కర్నూలు | నంద్యాల
వార్త
7 జనవరి 2026 బుధవారం పేజీలు 4

# లంచంతో.. పట్టుబడ్డ ఎస్.ఐ..!






**కర్నూలు, జనవరి 06, ప్రభాతవార్త :**
కర్నూలు మహిళా పోలీసు స్టేషన్ లో ఎస్.ఐ. కిరణ్ కుమార్ ఒకేసు విషయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన శివనాగిరెడ్డి పై మహిళా పోలీసు స్టేషన్ లో తన భార్య వేదింపుల కెసు పెట్టింది. ఈక్రమంలో శివనాగిరెడ్డి పై హత్య యత్నం కేసు నమోదు అయ్యిందని అరెస్టు చేస్తారని ఎస్.ఐ. కిరణ్ కుమార్ శివనాగిరెడ్డి కి అపద్దం చెప్పాడు. ఈకేసులో అరెస్టు చేయకుండా ఉండాలంటే ముప్పై వేల రూపాయలు లంచం ఇవ్వాలని శివనాగిరెడ్డి ని ఎస్.ఐ డిమాండ్ చేశారని ఏసీబీ డీఎస్పీ సోమన్న తెలిపారు.



లంచం డబ్బులు 30 వేలు ఎస్.ఐ. ఇంటి వద్ద ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. లేని సెక్షన్ ఉన్నట్లు చెప్పి భయపెట్టి లంచం తీసుకోవడం పై కేసు నమోదు చేసి అరెస్టు చేస్తున్నామని డిఎస్పీ తెలిపారు.

# నెట్‌వర్క్.. నాట్ వర్క్..!



- మిద్దెలెక్కితేనే సెల్‌కు సిగ్నల్
- నెట్‌వర్క్ సమస్యతో గ్రామీణుల ఇబ్బందులు

**హాలహర్వి మండలంలోని పలు గ్రామాల్లో సెల్ ఫోన్ నెట్‌వర్క్ సరిగా లేక జనం ఇబ్బందులు పడుతున్నారు. మిద్దెలెక్కితేనే నెట్‌వర్క్ రావడం గగనంగా మారింది. వివరాల్లోకి వెళితే... హాలహర్వి మండలంలో 15 గ్రామ పంచాయతీలు, 9 మజారా గ్రామాలు ఉన్నాయి. ముఖ్యంగా మండలంలోని విరుపాపురం, నిట్రవట్టి, బిలేహాల్, సాకిబండ, అర్ధగేరి, సిద్ధాపురం, బల్లూరు గ్రామాల్లో సెల్‌ఫోన్ నెట్‌వర్క్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎవరికైనా ఫోన్ చేసి మాట్లాడాలన్నా తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. మాట్లాడుతుండగానే సిగ్నల్ కట్ అవుతుంది. నెట్‌వర్క్ సమస్యతో అవతల వారి మాటలు వినిపించక ఇబ్బందులు పడుతున్నారు. నెట్‌వర్క్ ఎక్కడ వస్తుందో అక్కడికి వచ్చినా ఫోన్‌లో మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.**

**హాలహర్వి, జనవరి 06, ప్రభాతవార్త;**

**- రేషన్ డీలర్ల పరిస్థితి దయనీయం**

చౌక దుకాణాల డీలర్ల పరిస్థితి మరీ దారుణం. రేషన్ బియ్యం వేయాలన్నా కార్డుదారులు బయోమెట్రిక్ వేలిముద్ర వేయాల్సిందే. బయోమెట్రిక్ నెట్‌వర్క్ సర్వర్ సమస్యతో డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. బయోమెట్రిక్ సర్వర్‌కు సిగ్నల్ రాకపోవడంతో కార్డుదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కార్డుదారులు వాపోతున్నారు.

**- ప్రభుత్వ సర్వేలకు నెట్‌వర్క్ సమస్య :**

ప్రభుత్వం గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులతో వివిధ రకాల సర్వేలు చేయాలని ఆదేశించింది. అయితే మండలంలోని విరుపాపురం, నిట్రవట్టి, బిలేహాల్ తదితర గ్రామాల్లో నెట్‌వర్క్ లేక ప్రభుత్వ యాప్‌లు పని చేయడం లేదు. అధికారులు మాత్రం సర్వేలు వేగవంతం చేయాలని సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి చేయిస్తున్నారు.



నెట్‌వర్క్, సిగ్నల్ రాకపోతే సర్వేలు ఎలా చేయాలని సచివాలయ ఉద్యోగులు వాపోతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఓటీపీ బయోమెట్రిక్, పథకాలు రిజిస్ట్రేషన్ సమయంలో నెట్‌వర్క్ అందక రైతులు, ప్రజలపై తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో నెట్‌వర్క్, సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# హాస్టళ్లలో.. నాణ్యత పెంచాలి..!

**: విద్యార్థుల చదువు, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**
**: స్టడీ అవర్స్‌తో 100 ఉత్తీర్ణత లక్ష్యం**
**: సిబ్బంది విధి నిర్వహణ ప్రదేశంలోనే నివాసం**




**కర్నూలు, జనవరి 06, ప్రభాతవార్త :**
సంక్షేమ వసతి గృహాలు ముఖ్యమంత్రి ఆశించిన స్థాయిలో చక్కగా పనిచేయాలని, విద్యార్థుల చదువు మరియు ఆరోగ్యంపై నిరంతర శ్రద్ధ పెట్టాలని బీసీ వెల్ఫేర్ శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి ఎస్. సత్య నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కర్నూలులోని సునయన ఆడిటోరియంలో అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన హెచ్‌డబ్ల్యూఓలు, ఏబీసీడబ్ల్యూఓలు, డీబీసీడబ్ల్యూఈఓలు, ఎంజేపీఏపీబీసీడ బ్ల్యూఆర్ ఈఐఎస్ ప్రిన్సిపాళ్లతో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, స్టడీ అవర్స్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది ఉద్యోగం చేసే ప్రదేశంలోనే నివసిస్తూ పర్యవేక్షణ పెంచాలన్నారు. పేరెంట్స్, టీచర్లు, వార్డెన్లతో క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించి విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. హాస్టళ్లలో మౌలిక వసతులు, విద్యార్థుల పనితీరుపై వార్డెన్లతో వివరంగా చర్చించారు. ఉత్తీర్ణత శాతం అధికంగా సాధించిన వార్డెన్ల అనుభవాలను ఇతరులు అనుసరించాలని సూచించారు. సీగ్రేడ్‌లో ఉన్న విద్యార్థులను ఏగ్రేడ్‌కు తీసుకురావాలని, హాస్టళ్లలో దోమల నియంత్రణ, మరమ్మతులపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ హాస్టల్స్ కార్యదర్శి మాధవి లత మాట్లాడుతూ, వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని, పరిశుభ్రత పాటించాలని, బలహీన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో 100 ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, నాలుగు జిల్లాల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగాలని, అధికారులు చదువు సమయంలో వసతి గృహాల్లో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. అంతకుముందు సైకియాట్రిస్ట్ సలీం భాష విద్యార్థుల్లో విద్యపై ఆసక్తి పెంచే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాలుగు జిల్లాల బీసీ వెల్ఫేర్ అధికారులు, మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, సహాయ బీసీ వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో 12 నుండి మకర సంక్రాంతి బ్రహ్మోత్సవములు



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి06, ప్రభాతవార్త :**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఈ నెల 12వ తేది నుండి 18వ తేది వరకు మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు తెలిపారు .బ్రహ్మోత్సవాలల్లో లోకకార్యర్ధమై విశేష పూజలు,వాహన సేవలు, హోమాలు, జపాలు, పారాయణలు, నిర్వహించడం జరుగుతుందన్నారు.అదే విధంగా జనవరి 15న సంక్రాంతి రోజున బ్రహ్మోత్సవ కల్యాణం,కల్యాణోత్సవానికి చెంచు గిరిజనులకు ప్రత్యేక ఆహ్వానం ఉంటుందని చెప్పారు.పంచహ్నికదీక్షతో ఏడు రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలు 18న ముగియనున్నట్లు తెలిపారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా కొన్ని ఆర్జితసేవలు నిలుపదల చేయడం జరుగుతుందని అన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారణ

**- పట్టణ సిఐ యుగంధర్**



**ఆళ్లగడ్డ, జనవరి 6, ప్రభాతవార్తః**
ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని ఆళ్లగడ్డ పట్టణ సిఐ యుగంధర్ తెలిపారు. మంగళవారం స్థానిక కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ యుగంధర్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రరావు, ఆర్ఈపిఎల్ రోడ్డు సేఫ్టీ మేనేజర్ ఖాదర్ వలి రూట్ అఫీసర్ కుత్బుద్దీన్ బాషాలు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతిఒక్కరు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలన్నారు. రోడ్డు నిబంధనలు నిర్లక్ష్యం చేయడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని యువత జాగ్రత్తగా ఉండాలని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ సుబ్బరాయుడు, కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భూమా శ్రీనివాస్‌రెడ్డి, టోల్‌ప్లాజా, అంబులెన్సు, పెట్రోలియం సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా ఆత్మహత్య

**బేతంచెర్ల, జనవరి 6, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని గోర్లగుట్టకు చెందిన దూదేకుల ఆశా బీ అనే మహిళ పురుగుల పేడరంగు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ షేక అబ్దుల్ నబి మంగళవారం తెలిపారు. వివరాల మేరకు ఆశా బీ తన ఇద్దరు కుమారులకు డ్యాన్స్ నేర్పించేందుకు బేతంచెర్లలోని ఓ డ్యాన్స్ స్కూల్ వద్దకు సోమవారం సాయంత్రం తీసుకువచ్చారు. గతంలో ఆమె రెండవ కుమారుడైన వలి మృతిచెందడంతో మానసికంగా సంక్రమంగా లేకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తండ్రి ఇమాం సాహెబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతురానికి భర్త కమాల్‌తో పాటు ఇద్దరు కుమారులున్నారు.



## జగన్ రాష్ట్రానికి వైరస్‌లా మారారు: గుడిశ క్రిష్ణమ్మ



**కర్నూలు హాస్పిటల్ జనవరి 6 ప్రభాతవార్త :**
వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి వైరస్‌లా మారారని తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిశ క్రిష్ణమ్మ విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలుగా, అవినీతికి కేంద్రంగా మార్చారని అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఘోరంగా ఓడించి కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని గుర్తుచేశారు. అయినా ఇప్పటికీ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు 2020లోనే జగన్ పాలనలో నిలిచిపోయాయని, అవసరమైన అనుమతులు లేకుండా పనులు ప్రారంభించడమే ఇందుకు కారణమని తెలిపారు. ఈ తప్పులను కూటమి ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రూ.3970 కోట్లతో హంద్రీనీవా కాలువ పనులు పూర్తిచేసి కుప్పం వరకు నీరు అందించిందని చెప్పారు. జగన్ హయాంలో విద్యుత్ చార్జీలు తొమ్మిది సార్లు పెరిగితే, కూటమి ప్రభుత్వం యూనిట్‌కు 13 పైసలు తగ్గించిందని గుడిశ క్రిష్ణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్ నంద్యాల నాగేంద్ర విక్రమ్ సింహ ధరూర్ జేమ్స్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చంద్రబాబు చీకటి ఒప్పందంతోనే .. ఎత్తిపోతల పథకం రేవంత్‌రెడ్డికి అప్పగింత

**- మాజీ మంత్రి శైలజానాథ్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి**



**నంద్యాల, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధిః**
చంద్రబాబు చీకటి ఒప్పందంతోనే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని రేవంత్‌రెడ్డికి అప్పగించారని మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, కల్పలతరెడ్డి, శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డా. దారా సుధీర్‌లు పేర్కొన్నారు. మంగళవారం పోతిరెడ్డిపాడు వద్ద నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వారు పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ లోని నాలుగు జిల్లాలను వెనకబాటు నుండి గట్టు ఎక్కించాలన్న ఉద్దేశంతో 2020లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.3,207 కోట్లతో ఈపథకానికి శ్రీకారం చుట్టారని దాదాపు 40 శాతం పనులు మా హాయంలోనే పూర్తి అయ్యాయన్నారు. మిగిలిన పనులను చంద్రబాబు పూర్తిచేయలేక తెలంగాణకు ఈరాయలసీమ ప్రాజెక్టు లిఫ్ట్‌ను చంద్రబాబు తాకట్టుపెట్టారని విమర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో.. ఇద్దరు మృతి..!

**ప్యాపిలి జనవరి6ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఎన్.రంగాపురం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన కే.సురేంద్ర, వై. రాజశేఖర్ మృతి చెందగా తలారి సురేంద్ర అనే వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. డోన్ పట్టణ సమీపంలోని అగ్రి సోల్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న ముగ్గురు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ముందు వెళ్తున్న ఎద్దుల బండిని ఢీకొన్నట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వర రావు యాదవ్ పరామర్శించారు అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన తలారి సురేంద్రను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రమాదం వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి టిడిపి నుండి సహాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గాయపడిన సురేంద్ర కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుల కుటుంబాలను టిడిపి మండల అధ్యక్షులు మెట్టుపల్లి సుదర్శన్, ఖాజాపీరా పరామర్శించారు. జరిగింది. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు అలాగే గాయపడిన కుటుంబానికి తెలుగుదేశం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని టీడీపీ నాయకుల మృతి పార్టీకి తీరని లోటని వై నాగేశ్వరరావు యాదవ్, సుదర్శన్, వెంకటేష్,తిమ్మప్ప మధు, రామచంద్రుడు ఈ సందర్భంగా తెలియజేసారు..



## పెద్దపులుల లెక్కింపు కారణంగా.. పాదయాత్ర తాత్కాలిక నిషేధం

**: ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో అటవీశాఖ నిబంధనలు**
**: పెద్దపులల సంరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి**
**: అడవి మార్గంలో పాదయాత్ర నిషేధంపై ప్రజలు సహకరించాలి**
**: ప్రాజెక్టు టైగర్ డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావు**





**ఆత్మకూరు జనవరి 6 ప్రభాతవార్త :**
దేశవ్యాప్తంగా ప్రతి నాలుగేళ్లకోసారి నిర్వహించే పులుల గణన (ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026) కార్యక్రమాన్ని నాగార్జున సాగర్ -శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో లెక్కింపు ప్రక్రియ ప్రారంభించినట్లు ఆత్మకూరు ప్రాజెక్ట్ టైగర్ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావు మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ జాతీయ స్థాయి పెద్ద పులుల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్‌లోని ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఫేజ్-III దశలో కెమెరా ట్రాప్‌ల ద్వారా పులుల గణన లెక్కింపు చేపట్టినట్లు ఆయన వివరించారు. బ్లాక్-1 పరిధిలోని ఆత్మకూరు, నాగలూటి, శ్రీశైలం రేంజ్‌లలో ఈ గణన ప్రక్రియ ఫిబ్రవరి 13వ తేదీ వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు.పులుల గణన శాస్త్రీయంగా ఆటంకాలు లేకుండా సజావుగా జరిగేందుకు గాను వెంకటాపురం నుండి హటకేశ్వరం వరకు పెచ్చెరువు-నాగలూటి మార్గం ద్వారా శ్రీశైలం పాదయాత్రను ఫిబ్రవరి 8వ తేదీ వరకు నిర్వహించవద్దని భక్తులకు ఈ సందర్భంగా సూచించినట్లు డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు.భక్తులు అటవీశాఖ అధికారులకు సహకరించి దోర్నాల రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించాలని సూచించారు. మహాశివరాత్రి పర్వదినాలను దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరి 8 నుండి 15వ తేదీ వరకు వెంకటాపురం -హటకేశ్వరం మధ్య పెచ్చెరువు-నాగలూటి మార్గం గుండా పాదయాత్రకు అనుమతి ఇవ్వనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తులందరూ ఈ సమాచారాన్ని గమనించి, అఖిల భారత పులుల గణన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలియజేశారు.



# ఇంటింటికివెళ్లి వ్యాధిగ్రస్తులను గుర్తించాలి - వైద్యాధికారులు



**పగిడ్యాల, జనవరి 6, ప్రభాతవార్త :** ఇంటింటికి వెళ్లి వ్యాధిగ్రస్తులను గుర్తించాలనీ సిబ్బందికి వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ఆశడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలకు వ్యాక్సినేషన్ గురించి ఇన్స్‌ట్యూషన్ డెలివరిస్ అయ్యేటట్లు తగు చర్యలు తీసుకొని రావడానికి చేయవలసిన పనులను విపులీ కరించారు. ఆశలు ఇంటింటికి తిరిగి వ్యధిగ్రస్తులను గుర్తంచి వారికి అందించవలసిన సేవలను వివరించారు. గ్రామాలలో ఎన్‌సిడి ప్రోగ్రాం జరిగినప్పుడు చేయవలసిన పనులగురించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి వారి ఇంటిదగ్గరికి పోయి వారికి అందించవలసిన చిక్సి ఏవిధంగా అందించవలసినవి తెలియజెప్పారు. డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎన్‌సడి ప్రోగ్రాం కింద 18సంవత్సరాలు దాటిన వాళ్లకు అందరికీ స్క్రీనింగ్ చేసి సప్పెడ్డెడ్ కేసులను గుర్తంచి వారికి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అవసరమైన చికిత్సలభించిన అనంతరం రెఫెరల్ కేసులను పిఐయు యూనిట్ రూము నెంబరు 222 క్యాన్సర్ సెప్పెడ్డెడ్ కేసులను పంపించాలనీ తెలిపారు. సిహెచ్ఓ రామగుర్రప్ప మాట్లాడుతూ ఎన్‌సిడిబి ఇన్విటేషన్ కార్డ్సు 30సంవత్సరాలు దాటిన స్త్రీలకు అందజేసి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్రాలకు పిలిపించికోని వారికి స్క్రీనింగ్ చేసి సప్పెడ్డెడ్ గుర్తించి వారికి చికిత్స అందించవలసి వుంటుం దన్నారు. వచ్చే వేసవి కాలంలో సీజన్ డిసీజెస్ అనగా డయేరియా, వాంతులు కేసులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలిపారు. ఆరోగ్యకేంద్ర సిబ్బంది, సూపర్‌వైజర్లు స్థాఫ్, ఎఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

**వ్యాదుల నివారణపై అవగాహన గోడపత్రిక వైద్యాధికారులు అవిష్కరణ :** మలేరియా డెంగ్యూ నివారణకు ముందుజాగ్రత్తలు తీసుకోవాలనీ నందికొట్కూరు మలేరియా సబ్ యూనిట్ అధికారి రామకృష్ణయ్య సూచించారు. ఆశడే కార్యాక్రమంలో బాగంగా ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ కృష్ణమూర్తి లచేత గోడపత్రికను అవిష్క రింపజేశారు. రామకృష్ణయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలనీ, దోమల నివారణకు దోమతెరలు వాడాలనీ ప్రజలకు తెలియజేయాలన్నారు. చలిజ్వరం, వణుకు తోపాటు జ్వరం వచ్చినప్పుడు వెంటనే రక్తపరీక్ష పూర్తిచికిత్స చేయించుకోవాలనీవివరించా లన్నారు. హెల్త్ అసిస్టెంట్ జగపతినాయక్, ఆశలు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.



## రెండు లారీలు డీ

**- ముగ్గిరికి తీవ్రగాయాలు**

**గోనెగండ్ల, జనవరి 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్ల ఆర్‌టీసీ బస్టాండ్ ప్రాంగణం నందు మంగళవారం సాయంత్రం జరిగిన రెండు లారీలు డీ కొన్న ప్రమాదంలో ముగ్గిరి వ్యక్తులకు తీవ్రమైన గాయాలయ్యాయి.అందులో రాజు అనే వ్యక్తికి కాలు విరిగి పోవడం మే గాక తలకు చేతులకు తీవ్రమైన గాయాలయ్యాయి.గాయాల పాలైన వారికి చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఎమ్మిగనూరు నుంచి లారీ (ఏపీ 39,యూయూ 5289 అనే నెంబరు గల లారీ) లోడ్‌తో కర్నూలు వెలుతుంది. అలాగే సెప్టింక్ ట్యాంక్ లారీ(ఏపీ 02టీడీ 3879) గోనెగండ్ల నుంచి ఎమ్మిగనూరుకు బయలు దేరింది.ట్రాఫిక్ రద్దీగా ఉండటంతో సెప్టింక్ ట్యాంక్ లారీ బస్టాండ్ లో నిలిచి పోయింది.వెనుక నుంచి బెళగల్ మండలం చెరువుపల్లెకు చెందిన రాజు అనే వ్యక్తి తన భార్య,తన కుమారుడుతో కలిసి ఎమ్మిగనూరు వైపు ద్విచక్రవాహనంలో వెలుతున్నారు.ట్రాఫిక్ రద్దీకారణంగా సెప్టింక్ ట్యాంక్ లారీ వెనుక వైపున ద్విచక్రవాహం నిలుపుకొని ఉన్నారు.అయితే కర్నూలు వైపుకు వెలుతున్నలోడ్ అధిక వేగంతో వచ్చి నిలిచి ఉన్న సెప్టింక్ ట్యాంక్ లారీని డీ కొన్నది.దీంతో సెప్టిక్‌ట్యాంక్ లారీ వెనకకు వచ్చింది.వెనుక ఉన్న రాజు యొక్క ద్విచక్రవాహనంకు లారీ వేగంగా తగలడంతో వాహనం పై ఉన్న ముగ్గురు ఎగిరి కింద పడ్డారు.దీంతో రాజుకు కాలు విరిగడమే గాక తీవ్రరక్తగాయాలు అయ్యాయి.అలాగే రాజు భార్య సువార్తమ్మకు వారి కుమారుడికి గాయాలయ్యాయి.పోలీసులు సంఘటన స్థలంకు చేరుకొని కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

## ప్రధార రహదారిపై ఉన్న మట్టిని తొలగించాలి



**దేవనకొండ, జనవరి 06, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలో స్టేట్ బ్యాంకు నుంచి భారత్ పెట్రోల్ బంకు వరకు ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న మట్టిని తొలగించాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రామాంజనేయులు అన్నారు. ఈ మేరకు మంగళవారం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి రామచంద్రారెడ్డి, ఎంపీడీఓ జ్యోతిలను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ రహదారిపై ఇరువైపులా మట్టి ఉండడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా మట్టిని తొలగించేలా చూడాలని కోరారు. నాయకులు వీరాంజి, శంకర్, బాషా, బీసన్న పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాలు అప్‌డేట్ చేసుకోండి

**- సీఎస్ డీటీ**



**చాగలమర్రి, జనవరి 6, ప్రభాతవార్తః** మండల వ్యాప్తంగా చౌక దుకాణాల డీలర్లు ప్రభుత్వం నుండి వచ్చే కమిషన్ కొరకు వారి వారి బ్యాంకు ఖాతాలను అప్‌డేట్ చేసుకోవాలని పౌర సరఫరాలశాఖ డిప్యూటి తహశీల్దార్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయకుమార్ ఆధ్వర్యంలో మండలంలోని చౌకదుకాణాల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ కార్డుల పంపిణి గురించి అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా ఉండే 39 చౌకదుణాదారులు తమ అధార్‌కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని రేషన్ సక్రమంగాపంపిణి చేయాలన్నారు. రేషన్ పంపిణిపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## కొలిమిగుండ్లలో యాక్సిడెంట్ కేసు నమోదు

**కొలిమిగుండ్ల, జనవరి 6, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలంగుహాల వద్ద నాయినిపల్లె గ్రామానికి చెందిన తలారి శివ ట్రాక్టర్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ గణుల రస్తా వైపు అతివేగంగా తిప్పగా పల్సర్‌వాహనానికి ఢీకొట్టడంతో పల్సర్‌వాహనంపై ఉన్న చెర్లోపల్లె గ్రామానికి చెందిన టి మధు, బోయ హరికృష్ణలు కిందపడి రక్తగాయాలతో ఆసుపత్రిలో చేరి చికిత్సపొంది మంగళవారం కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదచేయగా యాక్సిడెంట్ కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసు తెలిపారు.

## 8 నుంచి యాగంటి శివదీక్ష మాలధారపోస్టర్లను ఆవిష్కరించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే

**: కాటసాని రామభూపాల్ రెడ్డి**



**బనగానపల్లె,జనవరి 6,ప్రభాతవార్త :** మండలం లోని ఎర్రమల కొండల్లో వెలసిన మహిమాన్విత శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం శివదీక్ష మాలధారణ ఈనెల 8 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శివ దీక్ష మహోత్సవాల గోడపత్రికలను నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమా మహేశ్వరమ్మ దంపతులు ఆవిష్క రించారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి 33 ఏళ్ల క్రితం శివదీక్ష స్వీకరించి ప్రారంభించిన ఈ దీక్షలు ప్రతి ఏటా పుష్య మాసంలో ప్రారంభమై మండల కాలం 41 రోజుల పాటు దీక్షలు కొనసాగి మహాశివరాత్రి మరుసటిరోజు ముగుస్తాయి. ఈ నెల 8 న మండల దీక్ష కాలం (41 రోజులు), ఫిబ్రవరి 28 న అర్ధం మండల (21 రోజులు)దీక్ష, ఫిబ్రవరి 7 న ఏకాదశాహ్నికమ్ (11రోజులు) మాలధారణ స్వీకార కార్యక్రమాలు ఉంటాయని మాజీ ఎమ్మెల్యే కాటసాని అన్నారు. ఫిబ్రవరి 18న శివదీక్ష విరమణ,పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. శివ దీక్ష స్వీకరించువారు ఆకుపచ్చ వర్ణ వస్త్రములు ధరించి దీక్షా నియమాలు పాటించాలని అన్నారు.శివదీక్ష స్వీకరించిన వారికి శ్రీస్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. శివదీక్ష స్వాములకు శ్రీ ఉమామహేశ్వర స్వామి నిత్యాన్నదాన సంస్థ అన్నదాన వితరణ సదుపాయం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అదేశాలతో విచారణ




**చాగలమర్రి, జనవరి 6, ప్రభాతవార్తః** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల 4వ అంగన్‌వాడీ నిర్వహణ సక్రమంగా లేదని కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మంగళవారం ఐసిడిఎస్ నోడల్ అధికారి ఉమా మహేశ్వరీ, సీడిపివో తేజశ్వరీలు విచారణ చేపట్టారు. వారు మాట్లాడుతూ స్థానిక 4వ అంగన్వడీ కేంద్ర సహాయకురాలు ఉమాదేవి పాలు, గుడ్లు, పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయడం లేదని కేంద్రం సరిగా నిర్వహించడం లేదని ఫిర్యాదుచేయడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు ఆ కేంద్రం పరిధిలోని బాలింతలు, గర్భిణిలు, చిన్నారుల కుటుంబ సభ్యులను విచారించామన్నారు. వారితో రాతపూర్వకంగా స్టేట్‌మెంట్‌లను రాయించుకోవడం జరిగిందని ఈనివేదికలను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, సీనియర్ సహాయకులు విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఎంఈఓ ఇందిరకు ఘనంగా సన్మానం




**వెల్దుర్తి, జనవరి 6, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలం ఎంఈఓ ఇందిరను వెల్దుర్తి మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం మంగళవారం ఘనంగా సన్మానించారు. మంచి సూచనలు,సలహాలు ఇస్తూ క్రమశిక్షణ తో వెల్దుర్తి విద్యా వ్యవస్థను మంచి దారిలో నడిపిస్తున్న గొప్ప అధికారిణి అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి హైస్కూల్ నిర్వాహకులు జివి రమణ, శ్రీ విద్యానికేతన్ ఉన్నతపాఠశాల నిర్వాహకులు జి హరినాథ్, శారద స్కూల్ కరస్పాండెంట్ జల ప్రతాప్, శర్మాస్ స్కూల్ కరస్పాండెంట్ రంగమణి, శ్రీ పద్మ విద్యా వికాస్ కరస్పాండెంట్ డి. బడే సాహెబ్, అమరావతి స్కూల్ కరస్పాండెంట్ రాము, రామళ్లకోట శ్రీ లక్ష్మీ విద్యానికేతన్ కరస్పాండెంట్ సురేంద్రనాథ్, గోవర్ధనగిరి మహర్షి స్కూల్ కరస్పాండెంట్ ఎల్లా రాముడు, శ్రీ లక్ష్మీ సరస్వతి స్కూల్ కరెస్పాండెంట్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## గిరిజన ప్రతిభావంతుల క్రీడాకారుల ఎంపిక

**- రాష్ట్ర స్థాయి పోటీలు**



**కర్నూలు అర్బన్, జనవరి 6, ప్రభాతవార్త :** కాకినాడలో 1వ కిట్జ్-2026 రెండవ దఫ రాష్ట్ర స్థాయి ఎంపికలు కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గిరిజన క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఖేలో ఇండియన్ ట్రైబల్ గేమ్స్ (కిట్జ్-2026) నిర్వహించ బడుతోంది. ఈ క్రమంలో రెండవ దఫ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు 0801 2026 న కాకినాడలో నిర్వహించనున్నారు.తేదీ: 08 జనవరి 2026 వేదిక: డీ.ఎస్.ఎ. మైదానం, కాకినాడ క్రీడల అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్ర సెక్టారు పథకం కింద నిర్వహించనున్నారు. నిర్వహించే క్రీడలు (మొత్తం 7) అథ్లెటిక్స్ విలువిద్య (ఆర్చరీ) ఈ తవెయిట్ లిఫ్టింగ్ రెజ్లింగ్ (కుస్తీ) హాకీ ఫుట్‌బాల్ ఎంపిక ప్రక్రియ - రెండు దఫాలు మొదటి ద ఫరాష్ట్ర / యూనియన్ టెరిటోరీస్ స్థాయి ఎంపిక పోటీలు, రెండవ ద ఫజాతీయ క్రీడల సమాఖ్య (నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్) ద్వారా తుది ఎంపిక జరుగును. టీం క్రీడలు (హాకీ, ఫుట్‌బాల్) ప్రతి రాష్ట్రం నుంచి ఒక పురుషుల టీం ఒక మహిళల టీం రెండవ దఫ ఎంపిక ట్రయల్స్‌కు నామినేట్ చేయబడతాయి. వ్యక్తిగత క్రీడలు (అథ్లెటిక్స్, ఈత, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్) ప్రతి రాష్ట్రం నుంచి టాప్ 2 పురుషులు టాప్ 2 మహిళలు రెండవ దఫకు ఎంపిక అవుతారు. విలువిద్య (ఆర్చరీ) టాప్ 3 పురుషులు టాప్ 3 మహిళలు రెండవ దఫకు నామినేట్ చేయబడతారు. రిలే ఈవెంట్స్ అథ్లెటిక్స్ ఈత పోటీలలో ప్రతి రాష్ట్రం నుంచి ఒక పురుషుల టీం ఒక మహిళల టీం నామినేషన్ జరుగుతాయి. అర్హత ప్రమాణాలు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసి నగిరిజన కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం తప్పనిసరి ముఖ్యంగా పాల్గొనే గిరిజన క్రీడాకారులకు రవాణా భత్యం లేదు భోజన/కరువు భత్యం లేదు. ఈ క్రీడాకారులకు పంచవలసిందిగాజిల్లా షెడ్యూల్డ్ ట్రైబ్స్ సంక్షేమం సాధికారిత అధికారి దేవల్ల సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నందు సంప్రదించవలసిందిగా ఆయన తెలిపారు.

## ప్రతి కుటుంబానికి సంక్రాంతి కానుక, కిట్లు వెంటనే ఇవ్వాలి: సిపిఎం




**ఆత్మకూరు, జనవరి 6, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి కుటుంబానికి బియ్యం, పప్పు, చింతపండు, నూనె, చక్కెర, తో పాటు 18 రకాల నిత్యావసర సరుకులు పిల్లలకు మహిళలకు చీరలు, బట్టలు ఉచితంగా అందించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ రణధీర్, పట్టణ నాయకులు డి రామ్ నాయక్, ఏ సురేంద్ర,షేక్ ఇస్మాయిల్, జి నాగేశ్వరావు వీరన్నలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా ను ఏమీ ఇవ్వలేదని రాష్ట్రంలో వ్యవసాయ పారిశ్రామిక సంక్షోభంతో ప్రజలు ఆదాయాలు జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని అన్నారు. రిటైల్ షాపుల్లో సరుకులు బట్టలు కొనుగోలు తగ్గాయని పేర్కొన్నారు. గత ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్ లో తెలుగుదేశం వాగ్దానం చేసిన విధంగా ప్రతి మహిళకు రూ :1500కానీ, నిరుద్యోగ భృతి కానీ ఇంతవరకు అమలు చేయలేదని పేర్కొన్నారు. ముల్గే నక్కపై తాటికాయ పడ్డట్టు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగాచడంతో ఆదాయాలు కూడా పడిపోతున్నాయని తెలిపారు. లేబర్ మార్కెట్లో వేతనాలు పడిపోతున్నాయని ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ప్రతినెలా జీతం సకాలంలో ఇవ్వగలిగిన పరిస్థితిలో లేదని అన్నారు. ఈ స్థితిలో కనీసం సంక్రాంతి పండుగనైన సంతోషంగా జరుపుకునేందుకు ప్రభుత్వం ఉచితంగా ప్రతి కుటుంబానికి 18 రకాల నిత్యావసర సరుకులు పిల్లలకు మహిళలకు తమిళనాడు తరహాలో దోతి చీర నగదు ఇవ్వాలని వారు సిపిఎం పార్టీగా కోరారు.

## రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణి

**- తహశీల్దార్**



**ఆళ్లగడ్డ, జనవరి 6, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఏపీ రిజర్వ్‌లో భాగంగా మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో మంగళవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని చింతకొమ్మదిన్నె గ్రామంలోని రైతులకు ప్రభుత్వ రాజముద్రతో గల పట్టాదారు పాస్ బుక్కులను ఆళ్లగడ్డ తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలి

**- రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధిః** తెలుగుదేశం కార్యకర్తలే పార్టీకి అసలైన బలం మరియు ప్రాణవాయువు అని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పార్టీని కాపాడుకున్న కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని అర్హులైన ప్రతిఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నంద్యాల నియోజకవర్గాని న్ని అన్నిరంగాల్లో ఆదర్శవంతంగా తీర్చుదిద్దుతామని పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేస్తామని తెలిపారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి




**ఆళ్లగడ్డ, జనవరి 6, ప్రభాతవార్తః** బాల్య వివాహాలతో బాలికలకు ఎన్నో అనర్థాలతో పాటు అభివృద్ధి కూడ అగిపోతుంది కాబట్టి బాలికలు జాగ్రత్తలు వహించాలని, అలాగై సైబర్ నేరాలపై అప్రమత్తంగా ప్యానల్ లాయర్ షాహినా బేగం, ఐసిడిఎస్ అర్బన్ సూపర్ వైజర్ దస్తగిరమ్మ, ప్రిన్సిపాల్ ఫిరదౌస్‌లు తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ పరిధిలోని పడకండ్ల డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దస్తగిరమ్మ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చైల్డ్ మ్యారేజ్ ముక్తు భారత్ వందరోజుల కార్యక్రమం నిర్వహించారు. వారు బాల్యవివాహాలు సైబర్ నేరాలు ఫోక్సో చట్టాలు పర్యావరణ పరిరక్షణలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తిరుపతమ్మ, నాగేంద్రమ్మ, సాలమ్మ, సుజాత, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం దగ్ధం



**కొత్తపల్లె, జనవరి 6, ప్రభాతవార్తః** పశువుల కోసం నిల్వ చేసుకున్న పుశగ్రాసం ప్రమాదశాత్తు దగ్ధమైన ఘటన మండల కేంద్రమైన కొత్తపల్లెలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన రైతు బోయ రాముడు రెండు బండ్ల గడ్డిని పశువుల మేతను ఇతర రైతు పొలం నుంచి రూ.8 వేలకు కొనుగోలుచేశారు. దాన్ని సాయంత్రం ఇంట సమీపంలోని ఖాళీస్థలంలో వేసుకున్నారు. అయితే ఆ సమయంలో ఉన్నట్టు ఉండి మంటలు చెలరేగాయి. అది గమనించిన స్థానికులు నీళ్ల చల్లి మంటలను అర్పివేశారు. అప్పటికే పశుగ్రాసం కాలిపోవడంలో బాధితులు లబోదిబోమంటున్నారు.

## శాంతిరాం అసుపత్రిలో అరుదైన గుండె అపరేషన్ విజయవంతం




**నంద్యాల, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాలలోని శాంతిరాం సూపర్ స్పెష్పాలిటి హాస్పిటల్ కార్డియాలజి విభాగం నందు అరుదైన గుండె అపరేషన్ విజయవంతం అయింది. రక్తనాళాల్లో తీవ్రమైన కాల్షియం అడ్డంకులతో బాధపడుతున్న ఇద్దరు రోగులకు అత్యంత క్లిష్టమైన రోటా (రోటబ్లేషన్) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి ప్రాణదానం చేశారు. తీవ్రమైన గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పెద్ద లింగమయ్య, బీకర్ బి అనే ఇద్దరు రోగులు శాంతిరాం ఆసుపత్రిలో చేరారు. వీరి రక్తనాళాల్ల కాల్షియం పెరుకుపోయి రాయిలా గట్టిపడడంతో సాధారణ సెంట్టింగ్ ప్రక్రియ కష్టసాధ్యంగా మారింది. ఈనేపధ్యంలో కార్డియాలజిస్టులు డాక్టంర టి నిశితరెడ్డి, డాక్టర్ ఈ నిఖిల్ ప్రవీణ్ ఆధ్వర్యంలో వైద్యబృందం ఒకరోజు వీరిద్దరికి రోటా ప్రొసిజర్ నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ కాల్షియం వల్ల రాయిలా మారిన రక్తనాళాలను అత్యాధునిక రోటా టెక్నాలజితో శుభ్రం చేసి అపై స్టెంట్ వేయడం జరిగింది. సాధారణంగా ఇలాంటి క్లిష్టమైన ప్ర క్రియలు మెట్రో నగరాల్లో మాత్రమే జరుగుతుంటాయి కానీ శాంతిరాం ఆసుపత్రిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ వసతులతో నంద్యాలలోని దీనిని విజయవంతంగా పూర్తిచేశామన్నారు. ప్రస్తుతం రోగులిద్దరు కోలుకున్నారని వారు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఈఅరుదైన విజయం సాధించిన డాక్టర్ల బృందాన్ని శాంతిరాం హాస్పిటల్ యాజమాన్యం మరియు రోగుల బంధువులు ప్రత్యేకంగా అభినందించారు.

## అనుమతులు లేని క్రిమిసంహారక మందులు అమ్మితే చర్యలు తప్పవు



**కొత్తపల్లె, జనవరి 6, ప్రభాతవార్తః** అనుమతులు లేని రసాయనిక ఎరువులు, పాత రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల తహశీల్దార్ ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం డీలర్లను హెచ్చరిం చారు. వారు మంగళవారం మండల కేంద్రంలోని కొత్తపల్లె ఎరువుల దుఖాణాలు అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేని ఎరువులు అమ్మితే, ఎరువులను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా స్టాక్ వివరాలు, స్టాక్‌బోర్డులో వివరాలు ప్రతిదుకాణంలో పొందుపరిచి స్టాక్ రిజిష్టర్, బిల్లు బుక్కులు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. స్టాక్ రిపోర్టును ప్రతినెల మూడవ తేదిలోపు వ్యవసాయ అధికారి కార్యాలయానికి సమర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

# శనగ పంటను అఫిడ్ పురుగుల నుండి కాపాడుకోండి




**నంద్యాల, జనవరి 6, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లాలో రైతులు రబీలో విస్తారంగా శనగ పంటను సాగు చేస్తారని దానిన అఫిడ్ పురుగు లుయ ఆశించాయని వాటి నుండి రైతులు పంటను కాపాడుకోవాలని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ కాలేజి డైరెక్టరు యం.జాన్సన్, ప్రిన్సుపల్ మంజునాథ్‌లు సూచించార ఈపురుగులు చాలా చిన్నవిగా ఉండి శనగ మొక్కల కొత్త కొమ్మలు అకులు పూతలు మీద గుంపులుగా కనిపిస్తాయన్నారు. అకులను పసుపు రంగులో మారడము ఇటీవల కాలంలో తక్కువ ఉష్ణోగ్రతలు ,అదిక అర్ధత మబ్బు వాతావరణము పొలాల్లో కలుపు మొక్కల ఉనికి వంటి పరిస్థితులు బెంగాల్ గ్రా పంటలో అఫిడ్ విస్తంగా పెరగడానికి అనుకూలంగా మారాయన్నారు. వల్లజ తేమ ఎక్కువగా ఉన్న వాతావరణంలో వీటి పెరుగుదల వేగంగా జరుగుతుందని అఫిడ్ వైరస్ వ్యాధులను వ్యాప్తి చేసే అవకాశమ కూడా కలిగి ఉంటాయి. **నియంత్రణ చర్యలు :** పోలాల్లో కలుపు మొక్కలను తొలగించాలి. అదిక నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించడము. పంటను సమయానికి కోయడము. పంట పొలాలను తరుచు పరిశీలించడము.లేడీ బిటిల్స్ క్రైసోపా వంటి సహజ శత్రువులను కాపాడటము సహజ శత్రువులను ప్రోత్సహించే విధముగా రసాయన పిచికారి ని పరిమితముగా చేయడము ఇమిడాక్లోప్రిడ్ 17.8యస్‌యల్ 0.3 మిలీ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. థియామెథాక్సామ్ 25యుజి, 0.25 గ్రాములో లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పిచికారి ఉదయం లేదా సాయంత్రము వేళల్లో చేయడము చాలా మంచిదన్నారు. **రైతులకు సూచనలు :** పంట పొలాలను తరుచుగా పరిశీలించి అఫిడ్స్ దాడి ప్రారంభ దశలోనే నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. సహజ శత్రువులను కాపాడుతూ అవసరమైతే మాత్రమే రసాయనం పిచికారి చేయాలని చెప్పారు. పిచికారి తర్వాత 10=15 రోజులు పంటను మళ్లీపరిశీలించి అవసరమైతే పునరావృతము చేయాలని ఆరు స్పష్టము చేశారు.

## లాడ్జిల్లో ఆ సాంఘిక కార్యక్రమాలు నడిపితే చర్యలు:సిఐ



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 06, ప్రభాతవార్త :**
శ్రీశైలం మండలం సుండిపెంటలో ఉన్న ప్రవేటు లాడ్జిల్లో ఆ సాంఘిక కార్యక్రమాలు నడిపితే చర్యలు తప్పవని సుండిపెంట టుటౌన్ సిఐ గంటా సుబ్బారావు తెలిపారు.మంగళవారంనాడు పై అధికారుల ఉత్తర్వుల మేరకు లాడ్జిల యజమానులతో,మేనేజర్లతో పోలిస్ ఠాణాలో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ భక్తుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని లాడ్జిలోకి వచ్చే భక్తుల పట్ల మర్యాద పూర్వకంగా ప్రవర్తించలన్నారు .పేకాట,మత్తుపానీయలు మరియు వ్యబిచారము తదితర కార్యక్రమాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.అనుమానస్పద వ్యక్తులు వచ్చిన వెంటనే పోలీస్‌వారికి తెలియజేయాలని చెప్పారు.

## గర్భిణీలకు,పిల్లలకు వాక్సినేషన్ వేయించాలి



**క్రిష్ణగిరి, జనవరి 6, ప్రభాతవార్త :** గర్భిణీలకు, పిల్లలకు వాక్సినేషన్ తప్పని సరిగా వేయించాలని మెడికల్ ఆఫీసర్ జిల్లా నోడల్ ఆఫీసర్ రఘు,సురేశు అన్నారు. మంగళవారం రోజు ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు నెలవారి సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు పిల్లలకు, బాలింతలకు తప్పని సరిగా వాక్సిన్‌లను వేయించాలన్నారు.వాక్సిన్‌లను ఏవ్యాదులకు ఇస్తున్నామే లేదో వాటి వలన కలిగే ఉపయోగాలు, దుష్పఫలితాలు వారికి వివరించి చెప్పాలి అన్నారు. మాతా శిశు సంరక్షణ కార్డును ఆసుపత్రికి వచ్చినప్పుడు తప్పని సరిగా తీసుకొని రావాలన్నారు.మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లి పాలు పట్టించాలన్నారు. చేతుల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ అంశాలను వారికి వివరించాలన్నారు. ఆరోగ్య విస్తరణాదికారి గజేంద్రరెడ్డి, సామాజిక ఆరోగ్య అధి కారులు పద్మావతి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన వైసీపీ మండల కన్వీనర్



**హొళగుంద, జనవరి 06, ప్రభాతవార్త;** హైదరాబాద్‌లో మోకాళ్ల ఆపరేషన్ చేయించు కున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని మంగళ వారం హొళగుంద మండల వైఎస్సార్సీపీ కన్వీనర్‌సఫీవుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె.గిరి, శేషన్న, లక్ష్మణ్, మంజునాథ్, గర్జప్ప, రవి, కళింగ, యంకన్న కలిశారు. ఎమ్మెల్యే ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకన్నారు. త్వరగా కోలుకుని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో జగనన్న కచ్చితంగా ముఖ్యమంత్రి అవుఆరని, అందరూ కార్యకర్తలు, నాయకులు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కోరారు.

## రాఘప్ప మృతి బాధాకరం



**మంత్రాలయం, జనవరి 06, ప్రభాతవార్త;** టీడీపీ పార్టీకి రాఘప్ప ఎన్నో సేవలు అందించారని, రాఘప్ప అకాల మృతి పార్టీకి తీరనిలోటని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి వాపోయారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అనుచరుడు మాధవరం రాఘప్ప అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, మంత్రాలయం సొసైటీ ఛైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాఘప్ప మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాఘప్ప కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. రాఘప్ప ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులు అర్పించారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం..!



**పత్తికొండ రూరల్, జనవరి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామ కార్యదర్శులు, సర్పంచ్ లు ఒకరినొకరు సహకరించుకొని స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనం నందు మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు, సర్పంచులకు ఎంపీడీవో కవిత స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో కవిత మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమం ద్వారా చెత్త దిబ్బలు తీసివేసి, వ్యర్థాలను ట్రాక్టర్ ద్వారా బయటికి తరలించి గ్రామాన్ని శుభ్రపరచడం, మురికి కాలువల శుభ్రం చేయుట,ప్రధాన రోడ్ల వెంబడి బ్లీచింగ్ పౌడర్, సున్నము వంటి పదార్థాలు ఉపయోగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు డ్రా చేసుకొని తక్షణమే గ్రామాల్లో పనిచేసే గ్రీన్ అంబాసిడర్ లకు వేతనాలు చెల్లించాలన్నారు. ఈ నిధులు శానిటేషన్ పనులకు ఉపయోగించుకోవచ్చని సర్పంచులకు తెలిపారు. పత్తికొండ డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు..

## నిర్దేశించిన టార్గెట్‌ను పూర్తి చేసిన సెక్రటరీ



**కోవెలకుంట్ల, జనవరి 6,ప్రభాతవార్త :** కడప రీజన్‌లోనే నిర్దేశించిన టార్గెట్ రెండు నెలల ముందే పూర్తి చేసిన ఘనత ఒక్క కోవెలకుంట్ల సెక్రటరీకి దక్కిందని కడప రీజన్ వ్యవసాయమార్కెటింగ్ డిసియం లావణ్య అన్నారు. మంగళవారము కోవెలకుంట్ల మార్కెట్ యార్డును కడప రీజనల్‌డిప్యూటి డైరెక్టర్లు లావణ్య అకస్మికంగా తనికీ చేశారు. యార్డు నందు ఉన్న గోడౌన్‌లను అలాగే రైతులు దాచి ఉంచుకున్న దాన్యమును అమె పరిశీలించారు. ఇక్కడున్న సిబ్బంది వాటిని జాగ్రతంగా కాపాడుతున్న తీరు పరిశీలించి వారిని అబినందించారు. అఫీసు రికార్డులను పరిశీలించారు. అమె ప్రబాత వార్తతో మాట్లాడుతూ కడప రీజన్‌లోనే ముందస్తుగా అనుకున్న నిర్దేశించిన టార్గెట్ రెండు నెలల ముందే పూర్తి చేసిన ఘనతఇక్కడున్నసెక్రటరీ నారాయణస్వామికే దిక్కిందన్నారు. మార్చి నాటికి అయన టార్గెట్‌నే కాకుండా అదనముగా ప్రభుత్వానికి అదాయం తీసుకుని వస్తాడన్నా అవాబావాన్ని అమె వ్యక్తము చేశారు.

## ఎర్ర బ్యాడ్జిలతో ఆర్టీసీ యూనియన్ నిరసన



**బనగానపల్లె, జనవరి 6, ప్రభాతవార్త :** జోనల్ కమిటీ పిలుపు మేరకు కడప జోన్ నందు నెలకొని ఉన్న సమస్యలపైన అధికారులు స్పందించనందున బనగానపల్లె ఆర్టీసీ డిపో యూనియన్ మంగళవారం ఎర్ర బ్యాడ్జిలు ధరించి డిపో గేట్ ముందు తమ నీరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రీజనల్ ఉప కార్యదర్సులు కె ఆర్. ఎల్లయ్య,ప్రహ్లాద,డిపో ప్రసిడెంట్ జమ్ములయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ ఎస్ ఎస్ వలి,గ్యారేజ్ సెక్రటరీ దేవేందర్ రెడ్డి, ప్రసిడెంట్ గఫార్,అద్వర్యములో పెద్దసంఖ్యలోఈ కార్య క్రమములో సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి



**మంత్రాలయం, జనవరి 06, ప్రభాతవార్త;** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఎంఈఓ రాఘన్న అన్నారు. మంగళవారం మండలంలోని ఖగ్గల్లు హైస్కూల్, టి.నారాయణపురం పాఠశాల, కాచాపురం పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రెండో రోజుకి చేరిన సహకార సంఘాల ఉద్యోగుల రిలే నిరాహార ధీక్షలు



**కోడుమూరు, జనవరి 6, ప్రభాతవార్త ః** రాష్ట్ర వ్యాప్తంగా సహకారం సంఘాలల్లో పనిచేసే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై చేపట్టిన రిలే నిరాహార ధీక్షలు మంగళవారం నాటికి రెండో రోజుకి చేరాయి. స్థానిక సహకార సంఘం కార్యాలయం ఎదుట నిర్వహించిన రిలే నిరాహార ధీక్షలో లద్దగిరి సొసైటీ సిఇవో జి.దేవకుమార్, కోడుమూరు సొసైటీ సిఇవో ఆర్.మధుబాబు, హెచ్.కైరవాడీ సిఇవో కె.ప్రకాష్‌రెడ్డి, గోనెగండ్ల సిఇవో చంద్రశేఖర్లు కూర్చున్నారు. కాగా ఇక్కడ జరుగుతున న సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు సి.పిఎం పార్టీ మద్దత్తు ఉంటుందని ఆ సంఘం ప్రతినిధులు గపూర్, మోహన్, వీరన్నలు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా కోడుమూరు సిఇవో మధుబాబు మాట్లాడుతూ నేడు ఇక్కడ జరుగుతున్న రిలే నిరాహార ధీక్షలల్లో కోడుమూరు సొసైటీ పరిధిలోని ఆయా సొసైటీలలో పనిచేసే ఉద్యోగులంతా పాల్గొంటున్నారన్నారు. ఈ ధీక్షలు 9వ తేది వరకు కొనసాగుతాయన్నారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 06, ప్రభాతవార్త :**
లోక కల్యాణం కోసం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారిసేవగా) ఈ కైంకర్యం జరిపించ బడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖ శాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 6, ప్రభాతవార్త :**
లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సా క్షిగణపతిస్వామి వారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకా లతోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## శ్రీ బయలు వీరభద్రస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 6, ప్రభాతవార్త :**
శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేష పూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్య రోజులలో బయలు వీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగి పోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గందోధకం, పుష్పోదకం, శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీడీపీ ఇన్‌చార్జి



**హాలహర్వి, జనవరి 06, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన హాలహర్విలో మంగళారం కంది కొఉగోలు కేంద్రాన్ని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబునాయుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ, పంటల బీమా తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రైతు కొనుగోలు కేంద్రం ద్వారా క్వింటాల్ కింద రూ.8 వేలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శ్రీధర్, టీడీపీ నాయకులు క్రిష్ణమనాయుడు, చింతకుంట సొసైటీ ఛైర్మన్ గూళ్యం ప్రకాష్, నాయకులు లింగమల్లప్ప, మల్లప్ప, పూజారి మల్లన్న తదితరులు పాల్గొన్నార.

## స్వచ్ఛ సంక్రాంతిపై సమీక్ష నిర్వహించిన డిఎల్డీవో

**పాములపాడు, జనవరి 6, ప్రభాతవార్తః**



పాములపాడు మండలంలోని పంచాయితీ కార్యదర్శులకు ఎంపీడివో కార్యాలయం నందు స్వచ్ఛసంక్రాంతి – స్వామిత్వ సర్వేపై డివిజనల్ అభివృద్ధి అధికారి అన్వ రాబేగం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్వచ్ఛసంక్రాంతి సందర్భంగా చెత్తలేని గ్రామాలుగా శుభ్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే స్వామిత్వ సర్వేను త్వరగా పూర్తిచేయాలని సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడివో చంద్రశేఖర్, డిప్యూటి ఎంపీడివో సులోచన, తిరుపాలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నా భోజనం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు

**గోనెగండ్ల, జనవరి 6, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పుట్టపాశం ఉన్నత పాఠశాలలో మధ్యహ్నా భోజనంలో నాణ్యత లేదని రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు కర్నూలు,నంద్యాల జిల్లాలో రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి హస్టల్స్, పాఠశాలలో మద్యహ్నాభోజనం, అంగన్‌వాడీ కేంద్రాలలో భోజనం సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా, అలాగే రేషన్‌షాపులను తనిఖీ చేసేందుకు వచ్చారు.అందులో బాగంగా మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి గోనెగండ్ల మండలంలో పర్యటించారు.ఉదయం గోనెగండ్లలోని తహశీల్దార్ కార్యాలయంను తనిఖీ చేశారు.రేషన్‌షాపులకు సంబందించిన రికార్డులను పరిశీలించారు.అనంతరం పుట్టపాశం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మద్యహ్నాభోజనంను రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి పరిశీలించారు.మద్యహ్నాభోజనంకు వండిన పులిహోరాలో నాణ్యత పాటించ లేదని అలాగే భోజనంలోకి వండిన ఎగ్‌కర్రిలో ఉప్పు ఎక్కువగా ఉందని ఈ భోజనం పిల్లలు ఏలా



తినాలని ఆయన భోజన నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి సంఘటన మరోసారి జరగితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంఈవో రామాంజినేయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దేవనకొండ సచివాలయం తనిఖీ చేసిన డీఎల్‌డీఓ



**దేవనకొండ, జనవరి 06, ప్రభాతవార్త;**
దేవనకొండ సచివాలయాన్ని మంగళవారం డీఎల్‌డీఓ రామచంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. స్పెషల్ శానిటేషన్ ద్వారా జేసీబీని ఏర్పాటు చేసి డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం మండలంలోని కుంకనూరు జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి, అమలవుతున్న మధ్యాహ్నా భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, మండల జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి రఫీ, పంచాయతీ కార్యదర్శి రాముడు పాల్గొన్నారు.

## 23 ఏళ్ల కల సాకారం..

**– నిట్రవట్టిలో మళ్లీ ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభం – హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు**



**హాలహర్వి, జనవరి 06, ప్రభాతవార్త;**
మండలంలోని నిట్రవట్టి గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. గత 23 సంవత్సరాలూ సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న ఈ గ్రామానికి ఎట్టకేలకు బస్సు సర్వీసు పున:రుద్ధరించబడింది. మంగళవారం జెడ్పీటీసీ లింగప్ప బస్సును ప్రారంభించారు. బస్సు గ్రామంలోకి ప్రవేశించకగానే గ్రామస్తులు హారతులు పట్టి, మిఠాయిలు పంచుకుంటూ పండగలా వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లక్ష్మన్న, మహాలింగ, సదాశివ, హనుమంతు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా విద్యార్థులు, రైతులు, రోగులు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతూ ఇబ్బందులు పడేవారన్నారు. నేడు ఆర్టీసీ బస్సు గ్రామానికి కేటాయించడంతో సంతోషంగా ఉందన్నారు ఇక రవాణా సౌకర్యం సులభంగా మారుతుందని వారు సంతోషం వ్యక్తం చేశరు.

## మంత్రి దృష్టికి ఎంపీఈఓల సమస్యలు



**మంత్రాలయం, జనవరి 06, ప్రభాతవార్త;** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి ఎంపీఈఓల సమస్యలు తీసుకెళ్లినట్లు ఎంపీఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బసవరాజు తెలిపారు. మంగళవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి చేలుమీదుగా ఎంపీఈఓల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గత 12 సంవత్సరాలుగా ఎంపీఈఓలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎంపీఈఓల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్, కోశాధికారి మధుసూదన్‌గౌడ్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు డేవిడ్‌రాజు, రాష్ట్ర సంఘం సభ్యులు సుమంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోట్లకు కృతజ్ఞతలు తెలిపిన బిజెపి నాయకులు



**బేతంచెర్ల, జనవరి 6, ప్రభాతవార్తః**
కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగమోహన్‌రెడ్డిని డోన్ మార్కెట్‌యార్డు కమిటీ డైరెక్టర్‌గా నియమించడం పట్ల బిజెపి నాయకులు ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డికి మంగళవారం విలేఖరుల సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న తమ పార్టీ ప్రతినిధిని ఎమ్మెల్యే స్వయాన గుర్తించి డైరెక్టర్ పదవిని కట్టబెట్టడం హార్షణియం అన్నారు. అలాగే బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ అడ్వకేట్, మండల బిజెపి లీగల్ అడ్వయిజర్ నందిపల్లె నారాయణ, ప్రధాన కార్యదర్శి గుద్దేటి హరి, టౌన్ కార్యదరు ్శలు రవిశంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ, గణమద్దిలేటి పాల్గొనానరు.

# గ్రామస్థాయి నుండి వైసీపీని.. బలోపేతం చేద్దాం..

**: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**
**బనగానపల్లె జనవరి 6 ప్రభాతవార్త :**

గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు వైఎస్సార్సీపీ పార్టీ గ్రామస్థాయి సంఘాల సభ్యులు పనిచేయాలని పార్టీ మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి అన్నారు. మంగళవారం బనగానపల్లె లో పట్టణ అనుబంధ సంఘాల కమిటీ సమావేశాన్ని ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి వైఎస్సార్సీపీ పార్టీని బలోపేతం చేద్దామని,వైఎస్సార్సీపీ పార్టీ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని పార్టీ కల్పించిందని పార్టీ కార్యకర్తల సంక్షేమమే వైఎస్సార్సీపీ పార్టీకి ముఖ్యమని అందుకే ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేద్దాం పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా




వైఎస్ఆర్ సీపీ యువజన విభాగ అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి అబ్దుల్ ఫైజ్ వైఎస్సార్సీపీ మైనార్టీ విభాగ రాష్ట్ర కార్యదర్శి అత్తర్ జాహిద్ హుస్సేన్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి అంబటి రవి కుమార్ రెడ్డి వెంకట సుధాకర్ రెడ్డి లాయర్ మహేశ్వర రెడ్డి వైఎస్ఆర్సిపి బనగానపల్లె మండల కన్వీనర్ సన్నల జనార్దన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాలను నిర్భయంగా రాస్తున్న వార్తా జాతీయ దినపత్రిక



**– తహసీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీఓ విజయలలిత**
**హొళగుంద, జనవరి 06, ప్రభాతవార్త;**

రెండు తెలుగు రాష్ట్రాల్లో వార్తా తెలుగు జాతీయ దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందిందని హొళగుంద తహసీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీఓ విజయలలిత అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో వార్త రిపోర్టర్ విరుపాక్షి ఆధ్వర్యంలో ఎంపీడీఓ, తహసీల్దార్ల చేతులమీదుగా వార్తా తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీఓ విజయలలితలు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అక్రమాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు వారధిగా నిలుస్తూ నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రిక వార్తా దినపత్రిక అని అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తూ సమస్యల పరిష్కారానికి వార్తా దినపత్రిక కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు ముల్లా మోయిన్, పంచాయతీ మొహమ్మద్, షఫీ, నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్ షేక్షావలి, సీనియర్ అసిస్టెంట్ మహేష్‌గౌడ్, వీఆర్వోలు నాగరాజు, తిప్పన్న, దామోదర్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



# వైద్య వృత్తిలో నైతిక విలువలు కీలకం

**: డా. చిట్టి నర్సమ్మ, డా. వెంకటేశ్వర్లు**




**కర్నూలు హాస్పిటల్ జనవరి 6 ప్రభాతవార్త:**

కర్నూలు వైద్య కళాశాలలో పీజీ, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థుల కోసం"గుడ్ క్లినికల్ లేబరేటరీ ప్రాక్టీసెస్, ఎథిక్స్"పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, హాస్పటల్ సూపరింటెండెంట్‌లు డా. కే. చిట్టి నర్సమ్మ, డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్య వృత్తిలో నైతికత అత్యంత ముఖ్యమని అన్నారు. రోగులు ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం వైద్యుల వద్దకు వస్తారని, వైద్యం సమయంలోనే కాకుండా రోగి సమాచార పరిరక్షణలో కూడా నైతికత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వైద్యులు ప్రతి రోగిని కుటుంబ సభ్యుల్లా భావించి వైద్యం చేయాలని, వైద్య రికార్డులను క్రమం తప్పకుండా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎం.ఈ.యూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ సేవలన్ని అన్‌లైన్‌లోనే

**– జిల్లా రవాణాశాఖాధికారి శివారెడ్డి**



**నంద్యాల, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధిః**

రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ట్రాన్స్‌పోర్టు సేవలన్ని అన్‌లైన్‌లో ఉన్నాయని జిల్లా రవాణాశాఖాధికారి శివారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నిర్వహించిన సమీక్షసమావేశంలో మాట్లాడుతూ కొందరు తమ స్వార్థం కోసం ఎల్ఎల్ఆర్ డ్రైవింగ్ లైసెన్స్, లైసెన్స్ రెన్యువల్ తదితర అంశాలపై మధ్యవర్తులను సం ప్రదించకుండా నేరుగా అన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. కొందరు దళారులను నమ్మిమోసపోతున్నారని సేవలన్ని పారదర్శకంగా అన్‌లైన్‌లో ఉన్నాయని ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యంగా ఆటోనగర్‌లో కొందరు దళారులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యాలయంలో ఏజెంట్లు ఉండరని నేరుగా అన్నిసేవలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంవీఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# ఉచిత గ్యాస్‌లు పంపిణీ.

**: హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెకల్ రామకృష్ణ.**



**ఆదోని జనవరి 06 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కింద అందజేసిన ఉచిత గ్యాస్ సిలిండర్లను హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెకల రామకృష్ణ వినియోగదారులకు పంపిణీ చేశారు. మంగళవారం ఆదోని మండల పరిధిలోని ఆరెకల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కింద అందజేసిన గ్యాస్ సిలిండర్ పోయిలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండలను తెల్ల రేషన్ కార్డ్ కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు

# వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలి

**కొత్తపల్లె, జనవరి 6, ప్రభతవార్తః**



పదవతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలని ఎంపీడివో మేరి, ఎంఈవో నాగరాజులు ఉపాధ్యాయులకు సూచిం చారు. వారు మంగళవారం మండల పరిధిలోని దుద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వందరోజుల ప్రణాళిక ప్రత్యేక తరగతులను పరిశీలించారు. పబ్లిక్ పరీక్షల సిద్దంపై ఉపాధ్యాయుల బోధన తీరు అరాతీసి విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం చదివితే అధికమార్కులు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. ప్రతిటీచరు ఐదు పిల్లలను దత్తత తీసుకోవడం అలాగే వారిని అన్నిరకాలుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. వందరోజుల కార్యచరణ ప్రణాళిక అమలుచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డిని అభినందించారు. అనంతరం మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.

# రబి సీజన్లో పంట నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**ఎమ్మిగనూరు. జనవరి 06ప్రభాత వార్త:**

జిల్లా లో నిర్ణీత వ్యవధిలో పంట నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.వరలక్ష్మీ అన్నారు. మంగళవారం ఎమ్మిగనూరు మండలంలోని ఎర్రకోట గ్రామములోని విజయ్ భారత్ రైతు పొలములో చీనీ తోటలో అంతర పంటగా మినుము మరియు వేరుశనగ రకము వశిష్ఠ రకాలను పరిశీలించారు. అదేవిధంగా పంట నమోదును ఏ విధంగా చేస్తున్నారు అని పరిశీలించి త్వరగా రబీ పంటలను నమోదు చేయాలని ఆదేశించ్చారు. అలాగే ఎమ్మిగనూరు మండలంలో పెండింగ్ ఉన్న 3101 రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ ఐడి కింద నమోదు చేసుకోలేదు, రిజిస్ట్రేషన్ చేయనటువంటి రైతులు కూడా వెంటనే సమీప రైతుసేవ కేంద్రం దగ్గరికి వెళ్లి వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే ప్రభుత్వం నుంచి రావలసిన పథకాలు అన్ని రైతులకు అందాల్సినవి నిలిచిపోతాయి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మిగతా పథకాలు కూడా రైతులకు రావు,కావున వెంటనే రైతుల రిజిస్ట్రేషన్ అయినటువంటి 13 సంఖ్య గల ఐడి వెంటనే చేయించుకోండి. జిల్లాలో కావలసినంత బఫర్ స్టాక్ యూరియా ఉంది రైతులందరూ అధైర్య పడవద్దు. ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతుల అడిగిన వెంటనే యూరియా సప్లై చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎమ్మిగనూరు



మహమ్మద్ ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి శివశంకర్, సాంకేతిక వ్యవసాయ అధికారులు, నర్సింహులు, రాఘవేంద్ర అల్లిపీరా, విఏఏ లు రాజేష్, షైనీ, రసూల్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఈ సాక్ష్యంపై అవగాహన పెంచుకోండి



**నంద్యాల, జనవరి 6,ప్రభాతవార్త ప్రతినిధి :**

ఈ సాక్ష్యంలో పోలీసులు అవగాహన పెంచుకుని నేరాలను అదుపు చేయాని ఎయస్పి యుగందర్‌బాబు పోలీసు అదికారలకు సూచించారు. జిల్లా యస్పి అదేశాల మేరకు యస్పి కార్యాలయంలో మంగళవారం ఈ సాక్ష్య పై అవగాహన నిర్వహించారు. ఈసందర్భముగా ఎయ్‌పి యుగందర్‌బాబు మాట్లాడుతూనేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటరు (యన్ఐసి) అబివృద్ధి చేసాన ఈ సాక్ష్య పోలీసుయాప్ అనేది పోలీసు శాఖలకు అందుబాటులో ఉన్న మొబైల్ యాప్ పోలీసు అదికారులు నేరస్థలంపరిశీలన సాక్షాదారాల సేకరణ మొదలగు వాటిని పోటోలు వీడియోలు మరియు అడియో సాక్ష్యాలను ప్రత్యక్షంగా సేకరించిన సాక్ష్యాలు వెంటేనే క్లౌడ్ అదారితసర్వర్‌లలోఅప్‌లోడ్ చేయబడతాయి దీని వల్ల సాక్ష్యాలు తారుమారు అయ్యే అవకాశము ఉండదన్నారు ప్రతి పోటోవీడియో అడియో ఎక్కడ ఏ సమయంలో తీశారో తెలిపే జిపియస్ లొకేషన్‌మరియు టైమ్ స్టాంప్ అటోమెటిక్‌గా రికార్డు అవుతుంది బారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బియన్‌యస్‌యస్)నిబంధనలకు అనుగుణంగా డిజిటల్ అదారాలను సురక్షితంగా నిల్వ చేస్తుంది. దీని వలన పోలీసులు సేకరించిన సాక్ష్యాదారాల మార్పులు చెయ్యకుండా క్లౌడ్‌లో నిల్వ చేయబడతాయి. ఈ విదముగా చెయ్యడము ద్వారా కేసుల విచారణలో సమయం తగ్గుతుంది.మరియు నేరం చేసిన వారికి తప్పనిసరిగా శిక్ష విదించబడడము జరుతుంది. ఈ విదానము దేశవ్యాప్తంగా ఉందని తెలిపారు ఈకార్యక్రమంలో డిసిఆర్‌బి ఇంస్పెక్టరు మురళీదరరెడ్డి సబ్ ఇంస్పెకక్టరు దానమ్మ పాల్గొన్నారు.

# కొండను తవ్వి..ఎలుకను పట్టారు..!

## : 9. 38 కోట్ల ఉపాధి పనులపై బహిరంగ విచారణ




**పెద్దకడబూరు , జనవరి 6 ప్రభాతవార్త :**

పెద్దకడబూరు మండలంలో 20 పంచాయతీల్లో 202425 ఆర్థిక సంవత్సరంలో 9.38 కోట్ల ఖర్చు చేసి చేపట్టిన 990 పనులపై మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో ప్రభావతి అధ్యక్షతన డ్వామా అడిషనల్ పీడీ మాధవి లత ఆధ్వర్యంలో బహిరంగ విచారణ చేపట్టారు గత రెండు వారాలుగా ఎస్ఆర్పి రాజు ఆధ్వర్యంలో డి ఆర్ పి లు బృందాలుగా విడిపోయి క్షేత్రస్థాయిలో ఉపాధి పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు తనిఖీలు గుర్తించిన వాటిని బహిరంగ విచారణలో పంచాయతీల వారీగా చదివి వినిపించారు కొన్ని గ్రామ పంచాయతీలో ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు ఇందులో 93 వేలు నిధులను రికవరీ ,అలాగే ఇష్టానుసారంగా పనులు చేపించడంపై 46 వేల నిధులకు పెనాల్టీ విధించారు దాదాపు 9.38 కోట్ల పనులు చేపట్టి అందులో కేవలం 93 వేలు నిధులు మాత్రం రికవరీ ఆదేశించగా , 46 వేలు పెనాల్టీ విధించడంతో కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని వామపక్ష, ప్రజాసంఘాలు నాయకులు విమర్శించారు ఉపాధి పనులను పకడ్బందీగా చేపట్టి కూలీలకు 100 వేతనాలు అందించినప్పుడే ఉపాధి పనుల్లో పారదర్శకత వస్తుందన్నారు ఎప్పుడు లేని విధంగా తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ జరిగినట్లు పలువురు ఆరోపిస్తున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు షకీలా బేగం సురేంద్ర కుమార్ , లోకేశ్వర్ ఏ ఈ మల్లయ్య ఏపీవో చంద్రశేఖర్ ఈసీ ఖాదర్ భాష ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల టెక్నికల్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# కోడుమూరులో.. వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



**కోడుమూరు,జనవరి 6, ప్రభాతవార్త ః**

స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సర్పంచ్ భాగ్యరత్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో పత్రిక రంగం ఫోర్తు పిల్లర్‌గా పనిచేయడం గర్వించతగ్గ విషయమన్నారు. ప్రస్తుత రోజుల్లో సమాచారం అందించే సంస్థలు ప్రజల ముందుకు ఎన్నొచ్చినా.. దినపత్రికల ఆవశ్యకత ఎప్పటికీ చెదరన్నారు. ఏది ఎమైన సమాజిక సేవలను అనేక రకాలుగా మానవతాదృక్పదంతో పనిచేయడం విదితమే. ఇదే బాటలో పత్రికా రంగం కూడా సమాజిక భాద్యతగా పనిచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోఆర్డీ ఆర్.మంజుల, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య,పంచాయతీ శానిటేషన్ అధికారి వెంకటేశ్వర్లు,సురేష్,పంచాయతీ వార్డు సభ్యులు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్‌ను ఢీకొన్న కారు

**– ఒకరు మృతి మరోరికి గాయాలు**

**ఆళ్లగడ్డ, జనవరి 6, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ పట్టణ శివారులోని ఏవి గోదాము వద్ద మంగళవారం మోటార్ సైకిల్ కారు ఢీకొట్టింది. బైక్‌మీద ప్రయాణిస్తున్న ఆంజనేయులు మృతిచెందగా మోటార్ సైకిల్ నడుపుతున్న పవన్ కుమార్‌కు గాయాలు అయ్యాయి. అహోబిలంలో లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని మోటార్ బైక్‌పై వస్తుండగా ఈ ఘనట చోటుచేసుకుందని పేర్కొన్నారు. పోలీసులు మృతదేహాన్ని, గాయపడిన పవన్‌కుమార్‌ను హాస్పిటల్‌కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చక్రధర్ చౌదరి మృతి బాధ కలిగించింది : బిసి రాజారెడ్డి

**బనగానపల్లె జనవరి 6 ప్రభాతవార్త:**

బనగానపల్లె మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామ నివాసి తెలుగుదేశం పార్టీ నాయకుడు శివ శంకర్ కుమారుడు చక్రధర్ జనవరి 2న ప్రమాదవశత్తు మరణించారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసి రాజారెడ్డి మంగళవారం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించారు. బంగారు భవిష్యత్తు ఉన్న చక్రధర్ చౌదరి చిన్న వయసులోనే ఆకస్మికంగా మృతి చెందారన్న వార్త తనకు బాధ కలిగించిందని రాజారెడ్డి అన్నారు. కమ్మ శివ శంకర్ చిన్న కుమారుడు చక్రధర్ చౌదరి ఈనెల 2వ తేదీ ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుంచి కింద పడి చనిపోయారు. ఆ సమయంలో బిసి రాజారెడ్డి బనగానపల్లెలో అందుబాటులో లేక పోవడం వలన మంగళవారం వారిని పరామర్శించారు.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎంబీఏ పూర్తి చేసి, గ్రూప్స్ కోసం ప్రిపేర్ అవుతున్న, 22 సంవత్సరాల చక్రధర్ అకాల మృతి కుటుంబ సభ్యులకు ఎంతో తీరని లోటని, కుటుంబ సభ్యులందరూ చింత చెందకుండా మనోధైర్యంగా ఉండాలని వారికీ ధైర్యం చెప్పారు.



# పాఠశాలలను మూసివేస్తే ఉద్యమిస్తాం

**– ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సి.సుంకన్న**
**హొళగుంద, జనవరి 06, ప్రభాతవార్త;**

పాఠశాలలను మూసివేస్తే ఉద్యమిస్తామని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సి. సుంకన్న అన్నారు. ఎస్టీయూ హొళగుంద మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నూతన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అభినందన సభకు హొళగుంద మండల అధ్యక్షులు కె.శరణబసప్ప అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సి.సుంకన్న హాజరై మాట్లాడారు. ఇటీవల ప్రభుత్వం అధికారులు విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న కారణంతో పాఠశాలను దగ్గరలో ఉన్న ఇతర పాఠశాలల్లో విలీనం చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఈ ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఐదుగురు విద్యార్థులు లోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలను వేరొక పాఠశాలలోకి 30 మంది విద్యార్థుల్లోపు ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలను సమీప ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోకి, 50 మంది విద్యార్థుల్లోపు ఉన్నత పాఠశాలలో మరో ఉన్నత పాఠశాలల్లోకి విలీనం చేయడానికి ప్రతిపాదనలు కోరుతున్నారని, ఇలాంటి ఏకపక్ష నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క పాఠశాలను మూసివేయమని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేడు మాట మార్చడం సరికాదన్నారు. ఇప్పటికైనా పాఠశాలల మూసివేత ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి డి.పాండురంగ, సీనియర్ నాయకులు, గౌరవ అధ్యక్షులు పోతురాజు, దొడ్డ బసప్ప, వై.వెంకటేష్, పద్మావతి, సి.హెచ్.విజయమ్మ, కె.శ్రీనివాసులు, ఈరన్న, ఖలందర్, డి.చిన్నపరెడ్డి, మండల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

